క్లుప్తంగా

పోలింగ్ కేంద్రం పరిశీలన



చెర్లోపల్లిలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ యోగానందరెడ్డి

పుట్లూరు: చెర్లోపల్లిలోని పోలింగ్ కేంద్రాన్ని ఎంపీడీఓ యోగానందరెడ్డి మంగళవారం పరిశీలించారు. చెర్లోపల్లి పంచాయతీలో 1వ వార్డు ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి వసతులపై ఆరా తీశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో ఇళ్ల తనిఖీ



గార్లదిన్నెలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న క్వాలిటీ కంట్రోల్ అధికారి

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా మంగళవారం జగనన్న కాలనీల్లో క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా క్వాలిటీ కంట్రోల్ టీమ్ లీడర్ కరీముల్లా గృహ నిర్మాణ లబ్ధిదారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు నాణ్యంగా ఇళ్లు నిర్మించుకున్నారన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నవీన్‌కుమార్, వర్క్ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు రాణాప్రతాప్, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్లతో ప్రాణరక్షణ



పోలీసులకు హెల్మెట్లు అందించిన సీఐ రాజశేఖర్‌రెడ్డి

పామిడి: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలను రక్షించుకోవచ్చని సీఐ సీఐ రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం సీఐ రాజశేఖర్‌రెడ్డి సొంత డబ్బుతో పోలీసులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. ఎస్‌ఐ షేక్ చాంద్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు

యల్లనూరు : వెన్నపూసపల్లి జెడ్పీఉన్నత పాఠశాలలో గతేడాది 10వ తరగతిలో ప్రతిభచాటిన విద్యార్థులకు మంగళవారం నగదు పోత్సహకాలు అందజేశారు. మొదటి బహుమతి కింద రూ.5 వేలను మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ భోగాతి నారాయణ రెడ్డి, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, తృతీయ బహుమతి రూ.2 వేలను చెన్నారెడ్డి గారి పుల్లారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమార్తె హైమావతి విద్యార్థులకు అందించారు. అన్నదమ్ములు నాగార్జునరెడ్డి, బ్రహ్మానందరెడ్డి ప్రథమ బహుమతి కింద రూ.4 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3 వేలు, తృతీయ బహుమతిగా రూ.2వేలు అందజేశారు. అలాగే ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు భోగతి నారాయణరెడ్డి రూ.5వేలు విలువ చేసే బహుమతులను అందించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, అలరించాయి.

ముస్లిం ప్రజా సంఘాల జేఏసీ ఏర్పాటు



సమావేశమైన జేఏసీ నాయకులు

గుంతకల్లు: పట్టణంలోని ముస్లిం ప్రజా సంఘాలు అన్ని కలిసి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పాటు చేసుకున్నట్లు జేఏసీ అధ్యక్షుడు ఏ.మజహర్ హుసేన్ తెలిపారు. మంగళవారం భాగ్యనగర్‌లోని అల్లీపీరా మఠంలో ఈ ఎన్నిక నిర్వహించారు. ముస్లిం ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడిగా మజహర్ హుసేన్, ఉపాధ్యక్షుడిగా షేక్ అలం నవాజ్, హున్నూర్‌వలి, కార్యదర్శిగా యస్ యండీ ఆరీఫ్, సహాయ కార్యదర్శులుగా మౌల, షేక్‌షావలి, కోశాధికారులుగా అక్తర్‌బాషా, షంషుద్దీన్‌ను ఎన్నుకున్నారు.

నేడు మండల మీట్

పుట్లూరు: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ యోగానందరెడ్డి తెలిపారు. సమావేశానికి ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు హాజరు కావాలని కోరారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

• వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లు టౌన్: మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదామని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో 77వ స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా జరిగింది. మున్సిపల్ కార్యాలయంపై ఎమ్మెల్యే జాతీయపతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఎందరో మహనీయుల స్వాతంత్య్ర పోరాటం, ప్రాణత్యాగాల కారణంగానే మనమంతా స్వేచ్ఛావాయువులను పీలుస్తున్నామన్నారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనే ధ్యేయంగా సీఎం జగన్ గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే సేవలందిస్తున్నారు. ప్రజలకు విశిష్టసేవలందించిన పారిశుధ్య, ఇంజనీరింగ్ సిబ్బంది ఆరుగురికి రూ.5 వేల చొప్పున రివార్డులతో సత్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్ మైమూన్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు పాల్గొన్నారు.

స్థానిక జేఎఫ్‌సీఎం కోర్టు ఆవరణలో..

స్థానిక జేఎఫ్‌సీఎం కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి జి.మంజుల జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవవందనం చేశారు. మహనీయుల త్యాగనిరతిని ఆమె కొనియాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యూనస్ అహమ్మద్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. వార్డు సచివాలయాలపై ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రభుత్వ స్కూళ్లపై కమిటీ చైర్మన్లు జాతీయ పతకాన్ని ఎగురవేసి వందనం చేశారు. ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య, పోలీస్‌స్టేషన్లల్లో ఎస్‌హెచ్‌ఓలు జాతీయ జెండాలను ఎగురవేశారు.

పెద్దవడుగూరు: తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ నాగభూషణ, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ శంకర్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఈఓ రజిని, పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ వరలక్ష్మి, ఎంఆర్సీ భవనం వద్ద ఎంఈఓ రాముడు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ శ్రీదేవి, సర్పంచ్ వరలక్ష్మి, సీపీఐ నాయకులు నారాయణ, లింగన్న, సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

యాడికి: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ కార్యాయలంలో సీఎస్‌డీటీ సూర్యనారాయణ, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ మహబూబ్‌బాషా, పోలీస్టేషన్‌లో ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ హనుమాన్ నాయక్ మంగళవారం జాతీయజెండా ఆవిష్కరించారు. ఎంఆర్సీలో ఎంఈఓలు కాశెప్ప, ధనలక్ష్మి, విద్యుత్ కార్యాలయంలో ఇంచార్జి ఏఈ రాజారావు, యాడికి, రాయలచెరువు పీహెచ్‌సీలలో శ్రీరామ్ కుమార్, పరమేశ్వర్, అప్పయ్య, దేవరాజన్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. పంచాయతీల్లో సర్పంచులు జాతీయజెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, వైస్ ఎంపపీ చెన్నప్ప, ఈఓపీఆర్డీ వెంకటేష్, పంచాయతీ ఈఓ ఎర్రిస్వామి, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్, గుంతా రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.



గుంతకల్లు టౌన్: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్, చైర్‌పర్సన్ భవానీ

బుక్కరాయసముద్రం: మండలంలో వాడవాడలా స్వాతంత్య్ర దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. తాహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయభాస్కర్, ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ నాగార్జునరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆస్పత్రిలో డాక్టర్ లక్ష్మిస్వాతి, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ శ్యాం సుందర్‌రెడ్డి, ఎంఈఓ కార్యాయలంలో లింగానాయక్, ఐకేపీలో ఏపీఎం మద్దిలేటి, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ వెంకటరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి వందనం సమర్పించారు. జంతలూరు వద్ద ఉన్న ఏపీఎస్పీ బెటాలియన్‌లో కమాండెంట్ జగదీష్ (ఐపీఎస్) జెండాను ఆవిష్కరించి ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఓపెన్ ఎయిర్ జైల్లో సూపరింటెండెంట్ చిన్నారావు, జిల్లా జైల్లో సూపరింటెండెంట్ రహ్మాన్ జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు. బీకేఎస్ హైస్కూల్‌లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

గుంతకల్లు రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బీవీ మాధవి, ఎంపీడీవో వెంకటరమణప్ప ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాము జాతీయ జెండాను ఆవిష్కరించారు. కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈవో వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

పెద్దపప్పూరు: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్య్ర దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ లక్ష్మానాయక్, ఎంపీడీఓ రామకృష్ణ, ఇన్‌చార్జ్ ఎంపీపీ రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: గుత్తి, గుత్తి ఆర్‌ఎస్‌లలో మంగళవారం 77వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గుత్తి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మండల పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పాస్టర్లు వైపీ బాబు, వాసు, సాల్మన్ రాజ్, అబ్రహం, జాకోబ్, అహరోన్, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ పీరా జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాసులు, చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్‌పర్సన్ బిందె వరలక్ష్మి, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ డిల్లీశ్వరి, ఏడీజే కోర్టు ఆవరణలో ఏడీజే శ్రీనివాసులు, సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు హరిత, దీప్తి, ఎస్టీఓ కార్యాలయంలో ఎస్టీఓ సురేష్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ గురునాథ జాతీయ జెండా ఎగురువేశారు. స్టాక్ పాయింట్‌లో డీటీ సూరి, సబ్ జైల్లో సూపరింటెండెంట్ మహేశ్వరుడు, పోలీసుస్టేషన్‌లో సీఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ రామకృష్ణారెడ్డి, సెబ్ పోలీసు స్టేషన్‌లో సీఐ వరలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వెటర్నరీ ఆసుపత్రిలో ఏడీ భారతి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ రవి నాయక్, ఆర్అండ్‌బీ కార్యాలయంలో డీఈ రెడ్డి, గుత్తి ఆర్ఎస్‌లోని డీజిల్‌షెడ్‌లో సీనియర్ డీఎంఈ రమేష్, రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో డీఎంఈ ప్రమోద్, దక్షిణ మధ్య రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ చైర్మన్ రేవతి, గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ వీకే వాణి జెండాలను ఆవిష్కరించి వందనం సమర్పించారు.

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా మంగళవారం 77వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని ప్రభుత్వ కా ర్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు ,గ్రామసచివాలయాల్లో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీఓ, ఎమ్మార్సీ, వైకేపీ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, గ్రంథాలయం, పీహెచ్‌సీ, వద్ద అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు.

పామిడి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో మంగళవారం 77వ స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆర్‌వీ సునితబాయి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రభాకర్‌నాయక్, జెడ్పీటీసీ ఎల్ శోభారాణి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, ఎమ్మార్సీలో ఎంఈఓ జయానాయక్, పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజశేఖర్‌రెడ్డి, పామిడి మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఈఓ పీ చంద్రశేఖర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుభద్రమ్మ, మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపాల్ అరుణ, టీసీ హైస్కూల్‌లో హెచ్ఎం శ్రీరామ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. చైతన్యస్కూల్ ఆధ్వర్యంలో 250 అడుగుల పొడవుగల జాతీయజెండాతో ర్యాలీ చేశారు. వైస్ ఎంపీపీలు నక్కా సౌభాగ్య, కాయల మహేష్, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్, డీటీ జీ లక్ష్మీనారాయణ రెడ్డి, ఏఓ డీ లీనా వసుంధర, ఈఓఆర్డీ బీవీ శశికళ తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు: మండలవ్యాప్తంగా మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో తివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శింగనమల: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం స్వాతంత్య దినోత్సవం ఘనంగా జరిగింది. సొసైటీ కార్యాలయంపై డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ యోగేశ్వరి, పోలీస్‌స్టేషన్‌పై ఎస్ఐ బాలకృష్ణయ్య, ఐసీడీఎస్ కార్యాలయంపై సీడీపీఓ ఉమాశంకరమ్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. శింగనమల మార్కెట్‌యార్డ్‌లో చైర్‌పర్సన్ భూమిరెడ్డి సునీత ఎగుర వేసి వందనం సమర్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ మూడ్ గీత, సీఈఓ కేదార్‌నాథ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

యల్లనూరు: తహసీల్దారు, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్, వ్యవసాయ, ఎంఈఓ, పంచాయతీ కార్యాలయాలు, పీహెచ్‌సీలు, గ్రంథాలయం, సచివాలయాల్లో మంగళవారం జాతీయ జెండా ఎగరవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ గంగాదేవి, సర్పంచులు రామాంజులరెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, సునీత, ఎస్ఐ రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దారు శ్వేత, ఎంఈఓ చంద్రశేఖర్, పరమేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి: పట్టణంలో మంగళవారం 77 వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి వెంకట సుబ్బరాయుడు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. వేడుకల్లో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మునివేలు, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ సీఎం గంగయ్య, పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ హమీద్‌ఖాన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం వద్ద యువనేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ హరినాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఓబుళరెడ్డి, కౌన్సిలర్లు రంగనాథ రెడ్డి, నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వర్‌రెడ్డి, డీవీ కుమార్, కేశవరెడ్డి, బాబా, గురుశంకర్ పాల్గొన్నారు. వక్ఫ్ బోర్డు కార్యాలయం ఆవరణంలో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ హీరాపురం ఫయాజ్‌బాషా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు షాషా వలి, మెంబర్లతో కలసి జెండాను ఆవిష్కరించారు. వక్ఫ్ బోర్డు సభ్యులు మహబూబ్ బాష, ఖతిఫ్ ఆరిఫ్, ఖతిఫ్ సుల్తాన్ మెహియుద్దీన్, హయాత్ ఖాద్రీ, సయ్యద్ ఆరిఫ్, మిన్ హజ్ అబ్దుల్ రెహమాన్, దాదా ఖలందర్, బాబు, గురుప్రసాద్‌రెడ్డి, బషీర్, ప్రసాద్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి రూరల్ పరిధిలో....

ఎంపీడీఓ కార్యాలయం, రూరల్ పోలీస్ స్టేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, హౌసింగ్ కార్యాలయాల్లో అధికారులు జెండాను ఎగురవేశారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఈవీ సుబ్బారెడ్డి, డీఓఏ నటరాజేశ్వర్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. సీవీఆర్టీ ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్, జూనియర్ కళాశాలల్లో, అల్ట్రాటెక్, పెన్నా, అర్జాస్, పరిశ్రమలతో పాటు గ్రామ సచివాలయాల్లో కార్యక్రమం ఘనంగా జరిగింది.



గుంతకల్లు టౌన్: కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఎగురవేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి మంజుల



పుట్లూరు: సచివాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



యల్లనూరు: తహసీల్దారు కార్యాలయం వద్ద జెండాకు వందనం సమర్పిస్తున్న డీటీ శ్వేత



ఓపెన్ ఎయిర్ జైల్లో జెండా ఎగుర వేస్తున్న సూపరింటెండెంట్ చిన్నారావు



బెటాలియన్‌లో సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేస్తున్న కమాండెంట్ జగదీష్

మహాత్ముల త్యాగాలను మరువరాదు



నార్పల: గాంధీ విగ్రహం వద్ద వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

• ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నార్పల: దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్ముల త్యాగాలను ఎన్నటికీ మరువరాదని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన 77వ స్వాతంత్ర దినోత్సవంలో ఆమె జాతీయ జెండా ఆవిష్కరించారు. భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం మన దేశమన్నారు. గాంధీజీ కన్న కలలను రాష్ట్ర ప్రభుత్వం నేరవేరుస్తోందన్నారు. నాణ్యమైన చదువు, మెరుగైన వైద్యసేవలు, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని గుర్తు చేశారు. అంతకు ముందు నార్పల ప్రధాన కూడలిలో ఉన్నా గాంధీ విగ్రహానికి, పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్నా అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి దేశానికి వారు చేసిన సేవలు స్మరించుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి,అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, సర్పంచు మన్నీల సుప్రియ, ఎంపీపీ నాగేశ్వరావు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, సొసైటీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, కో–ఆప్షన్ షాబీరా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమీర్, పాఠశాల కమిటీ చైర్మన్ పల్లె బాలకృష్ణారెడ్డి, నాయకులు బాలనాగి శీనా, దాడితోట బాషా, చికెన్ గోపాల్, గొల్ల సుధాకర్, శంకర్‌యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్‌యార్డులో జరిగిన వేడుకల్లో యువనేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి



పెద్దవడుగూరు: జెండాకు వందనం సమర్పిస్తున్న తహసీల్దార్ నాగభూషణ



గుత్తి బస్టాండ్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న పాస్టర్లు



పామిడి: జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



యాడికి : జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న ఎంపీపీ బొంబాయి ఉమాదేవి



శింగనమల: జెండా వందనంలో పాల్గొన్న డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి



శింగనమల: జెండా వందనం సమర్పిస్తున్న మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ భూమిరెడ్డి సునీత

యువకుడి ఆత్మహత్య

తాడిపత్రి: పట్టణంలోని సుంకులమ్మ పాలెం వీధిలో ఓ యువకుడు మంగళవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు..సోమయ్య, సుగుణమ్మ దంపతుల పెద్ద కుమారుడు జయరాజ్ (24) బెంగళూరులోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసేవాడు. రెండు రోజుల క్రితం ఇంటికి వచ్చిన అతడు దొమ్ముల్లో నొప్పిగా ఉందని చెప్పాడు.తల్లి బయటకు వెళుతుండగా పాలకోవ తేవాలని కోరాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు జయరాజ్‌ను కిందికి దించి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

రామగిరి ఎగువతండాలో చోరీ

పామిడి: రామగిరి ఎగువతండాలో మంగళవారం చోరీ జరిగింది. బాధితుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన శ్రీనివాసులునాయక్, పొట్టేళ్ల పెంపకం, అతడి భార్య దుర్గాబాయి కూలీగా పనిచేసేవారు. బుద్ధిమాంధ్యురాలైన కుమార్తె హేమావతిని ఇంటి వద్ద ఉంచి వారు పనులపై బయటకెళ్లారు. హేమావతి లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరవడి బీరువాలో ఉన్న రూ.1.25 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. మధ్యాహ్నం భార్యభర్తలు ఇంటికి చేరుకున్నారు. బీరువాలోని వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉండటం, నగదు లేకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ షేక్ చాంద్‌బాషా తెలిపారు.

‘టీడీపీలో చేరింది ఆ పార్టీ కార్యకర్తలే’

గుత్తి: గుత్తి , గుత్తి ఆర్ఎస్‌లలో సోమవారం కొందరు టీడీపీ కార్యకర్తలే తిరిగి టీడీపీలో చేరారని, అయితే వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు చేరారని టీడీపీ నాయకులు ప్రకటించడం విడ్డూరంగా ఉందని వైఎస్సార్ సీపీ నాయకులు విమర్శించారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లాలో మంగళవారం కౌన్సిలర్లు వరదరాజులు, కేవీ రమణ, ఫరూక్, నజీర్, వాల్మీకి శివ, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ పీరా, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్ యాదవ్, నాయకులు బేడల వెంకటరాముడు, సుంకం రఫి, సునీల్, పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి విలేకరులతో మాట్లాడారు. టీడీపీలో రెండు , మూడు గ్రూపులు ఉన్నాయని, ఓ గ్రూపు కార్యకర్తలు మరో గ్రూపులో చేరారన్నారు. ఓ టీడీపీ నేత ఒక గ్రూపులో ఉన్న వారిని డబ్బుతో తన గ్రూపులో చేర్పించారు తప్పా వైఎస్సార్ సీపీ కార్యకర్త ఎవరూ చేరలేదన్నారు. 2014, 2019 ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులకు పోటీగా టీడీపీ తరపున పోటీ చేసిన వారు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఎలా అయ్యారో వారే చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించడం సీఎంగా రెండో సారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అంగడి వలి, హరినాథ్‌రెడ్డి, హరి, అరటి పండ్ల చంద్ర, హమాలి రామాంజి, చికెన్ వెంకటేష్, శేషు, లక్ష్మిరెడ్డి, రాము, నారాయణస్వామి, కటిక ఖురేషి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కౌన్సిలర్లు, నాయకులు

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభం

యల్లనూరు: బుక్కాపురంలో బుధవారం గ్రామ సచివాలయం, డా.వైఎస్సార్ విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేందాన్ని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రారంభించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ గంగాదేవి మంగళవారం తెలిపారు. అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. మధ్యాహ్నం 1 గంటకు గడ్డంవారిపల్లిలో డా.వైఎస్సార్ విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు కొడవండ్లపల్లి, ఆరవేడు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపడతారన్నారు.

నేడు గుత్తి నుంచి గుంతకల్లుకు పాదయాత్ర

గుత్తి: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మరోసారి కావాలని, గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డి మరోసారి గెలవాలని ఆకాంక్షిస్తూ వైఎస్సార్‌సీపీ 14వ వార్డు ఇన్‌చార్జ్ సునీల్ ఆధ్వర్యంలో బుధవారం పాదయాత్ర చేపట్టనున్నారు. గుత్తి ఆర్అండ్‌బీ బంగ్లా నుంచి గుంతకల్లు వరకు సునీల్‌తో పాటు పలువురు యువకులు పాదయాత్ర చేయనున్నారు. ఉదయం 8 గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుందని అందరూ వచ్చి సంఘీభావం ప్రకటించాలని సునీల్ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు.